1. వర్షపునీటి pH విలువ 5.6 కంటే తక్కువైతే దానిని ........................ అంటాం. ఆమ్లవర్షం

2. pH విలువ 5.5 కంటే తక్కువైతే ........................ ప్రారంభమౌతుంది. దంతక్షయం

3. నోటిలో ఉన్న బాక్టీరియా దంతాల మధ్య ఉన్న ఆహార పదార్థాలను వియోగం చెందించి ఆమ్లాలను ఉత్పత్తి చేయడం వల్ల pH తగ్గుతుంది.

4. ఆహారం తిన్న తర్వాత నోటిని క్షార స్వభావం ఉండే టూత్‌పేస్ట్‌తో శుభ్రపర్చుట వల్ల ఆమ్లాలను తటస్థీకరించడం ద్వారా దంతక్షయం నివారించవచ్చు.

5. సాధారణంగా మెగ్నీషియం హైడ్రాక్సైడ్ (మిల్క్ ఆఫ్ మెగ్నీషియా) అనే బలహీన క్షారాన్ని ఉపయోగిస్తారు.

6. రైతులు ఆమ్ల / క్షార స్వభావం ఉన్న మట్టి ఉన్నప్పుడు దానికి సున్నపు పొడిని లేదా కాల్షియం కార్బొనేట్‌ను కలుపుతారు.

7. బేకింగ్ సోడా వంటి బలహీన క్షారాన్ని తేనెటీగ కుట్టిన ప్రదేశంలో రుద్దితే నొప్పి తీవ్రత తగ్గుతుంది.

8. కీటకం కుట్టినపుడు కొండి నుండి మిథనోయిక్ ఆమ్లాన్ని (ఫార్మిక్ ఆమ్లం) విడుదల అవడం వల్ల మంట దురద కలుగుతుంది.

9. దూలగొండి ముండ్లు వనకు గుచ్చుకున్నప్పుడు మిథనోయిక్ ఆమ్లం వల్ల మంట కలుగుతుంది. ఇలాంటి సందర్భాలలో దుష్టిపాకు ఆకులతో రుద్దితే ఉపశమనం కలుగుతుంది.

10. క్లోరో ఆల్కలీ ప్రక్రియలో ఆనోడ్ వద్ద క్లోరిన్ వాయువు ఏర్పడుతుంది. కాథోడ్ దగ్గర సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణం ఏర్పడుతుంది.

11. వస్త్ర / కాగిత పరిశ్రమలో విరంజకారిగా బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగిస్తారు.

12. రసాయన పరిశ్రమలో ఆక్సీకరణిగా బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగిస్తారు.

13. క్లోరోఫాం తయారీలో కారకంగా బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగిస్తారు.

14. పదార్థాలను తొందరగా ఉడికించడానికి బేకింగ్ సోడా (వంట సోడా/ సోడియం హైడ్రోజన్ కార్బొనేట్) ను ఉపయోగిస్తారు.

15. వంట సోడా క్షయం చెందని బలహీనమైన క్షారం.

16. సోడియం హైడ్రోజన్ కార్బొనేట్ బ్రెడ్ / కేక్ తయారీలో విడుదల చేయడం ద్వారా పిండి పొంగడానికి మరియు మృదువుగా మారటానికి ఉపయోగపడుతుంది.

17. సోడియం కార్బొనేట్‌ను ($Na_2 CO_3.10H_2O$/ బట్టలసోడా) గాజు, సబ్బులు, కాగితం పరిశ్రమలో ఉపయోగిస్తారు.

18. ఒక లవణం యొక్క ఫార్ములా యూనిట్‌లో నిర్దిష్ట సంఖ్యలో ఉండే నీటి అణువులను స్ఫటికజలం అంటాం.

19. జిప్సం($CaSO_4 \cdot 2H_2O$) ను 373 K ఉష్ణోగ్రతకు నెమ్మదిగా వేడి చేస్తే పాక్షికంగా నీటి అణువులను కోల్పోయి కాల్షియం సల్ఫేట్ హెమిహైడ్రేట్($CaSO_4 \cdot 1/2\ H_2O$/ ప్లాస్టర్ ఆఫ్ పారిస్)గా మారుతుంది.

20. విరిగిన ఎముకలను తిరిగి సక్రమంగా అతికించడానికి వేసే కట్టులో POPవాడుతారు.